


బొంబాయి మహా నగరంలో పదహారంతస్తుల భవన మది. ఆ భవనంలో పన్నెండవ అంతస్థులో వున్నది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయం.

సమయం ఉదయం పది గంటలు కావస్తోంది. గ్రౌండు ఫ్లోరులో పైకి క్రిందకు లిఫ్టులో వెళ్ళే హడావుడిలో వున్నారు. అదీగాక లిఫ్టు ఆపరేటర్‌కు ఆ రోజు సెలవటంతో ఎవరికి వారే ఆపరేట్ అనేటప్పటికి టైమ్ చాలటం లేదు ఎవ్వరికీ. అందుకని కొంతమం దయితే కాళ్ళకు పని అప్పచెప్పి మెట్లు ఎక్కుతున్నారు.

అసలే ఆలస్యంగా బ్యాంకుకు బయలు దేరిన వసంత్‌కు దోవలో బండి ట్రబులయి ఇంకొంచెం ఆలస్యమయింది.

అలాగే ఆ బ్యాంకులోనే క్లర్క్‌గా పని చేస్తున్న సరోజకు కూడా లేటయ్యింది ఎందుకోమరి. ఇద్దరూ లిఫ్టులోకి అడుగు పెట్టి బటన్ ప్రెస్ చేశారు. లిఫ్టు మెల్ల మెల్లగా పైకి కదులుతోంది. లిఫ్టులో వీరిద్దరూ తప్ప ఇంకెవరూ లేరు. ఒకరికొకరు దొంగ చూపులు చూసుకుంటున్నారు. ఇద్దరూ ఒక బ్యాంకులో పని చేస్తున్నా ఇంతవరకూ ఒకరినొకరు పలకరించుకొని ఎరుగరు. ఇద్దరూ తెలుగువాళ్ళే మరి. లిఫ్టు అయిదో అంతస్థు దాటింది.

ఏంటి ఈ రోజు లేటా? అని అడిగాడు సరోజను వసంత్.

మీదీ లేటేగా, అంటే తనది లేటు కాదన్నట్లుగా.

లిఫ్టు ఎడో అంతస్థు దాటి ఎనిమిదో అంతస్థుకు పయనమయ్యింది. ఇంకా నాలుగు ఫ్లోరులు దాటితే స్టేట్ బ్యాంక్ ఆఫీసు.

ఈ రోజు ఆ పదహారంతస్తుల భవనంలో వున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు షార్ట్ సర్యూట్ వల్ల కరెంటు కట్ అయ్యింది. ఆ భవనమంతా చీకటిలో చిక్కుపడి పోయింది.

బొంబాయి మహా నగరంలో ఇలాంటి సంఘటనలు మహా అరుదుగా జరుగుతుం టాయి.

పాపం వసంత్, సరోజ వీళ్ళిద్దరూ లిఫ్టులో ఇరుక్కుపోయి వున్నారు.

అప్పుడే ఇద్దరి మధ్యా సంభాషణ మొదలయ్యింది.

అబ్బ ఎంతసేపు ఈ లిఫ్టులో వుండాలో అర్థం కావటం లేదు మేడమ్— అని కంగారు పడుతూ అన్నాడు వసంత్.

అసలే లేటయ్యింది. ఆ లేటులో ఇంకొంచెం లేటు— నసుగుతూ అంది సరోజ.

అయినా మళ్ళీ కరెంటు వచ్చేటప్పటికి

గరికపాటి బాలగంగాధర్ తిలక్

# మధురమైన వేళ



ఎలా అయినా పది పదిహేను నిముషాలు పట్టవచ్చు. అప్పటిదాకా తప్పదు మరి— అంటూ ఏవేవో చెప్పుకుపోతున్నాడు వసంత్.

ఎంతసేపూ ఈ కబుర్లు కాకపోతే ఇంకేమీ కబుర్లు లేవా నీ దగ్గర— అంటూ నవ్వింది సరోజ.

ఆ మసక చీకటిలో కూడా సరోజ పలువరస తళుక్కున మెరిసింది.

అప్పుడే పరీక్షగా చూసిన వసంత్— 'సరోజలో ఇంత అందం దాగి వుందా' అని మనస్సులో అనుకున్నాడు.

ఏంటబ్బా తనవంక అదే పనిగా చూస్తు న్నాడు. ఈ మధ్య ఆసెంబ్లీరౌడీ సినిమా ఏమన్నా చూశాడా ఏంటి కొంపదీసి— అని పవిట సర్దుకుంది సరోజ. దివ్యభారతి బాత్‌రూం సీన్ గుర్తు చేసుకుంటూ.

సరోజా ఐ లవ్ యూ— అంటూ సరోజను అమాంతం కౌగలించుకున్నాడు వసంత్.

ముందు కొంచెం కంగారు పడినా తర్వాత సర్దుకుని— ఏయ్ మిస్టర్ ఏంటిది— కాస్త కోపం నటిస్తూ అంది సరోజ.

సారీ సరోజా ఏదో తెలియని మైకంలో అలా అనేశాను— తప్పు చేసినవాడిలా తల వంచుకొని నిల్చున్నాడు వసంత్.

ఫర్వాలేదులే ఏదో అలా అయితే ప్రయోజ నం ఏముంది. ఇంకేమన్నా చేయాలి గాని— సిగ్గుపడుతూ అంది సరోజ.

అంతే వసంత్‌కు ఎక్కడలేని ధైర్యం వచ్చింది. మెల్లగా సరోజను సమీపించాడు—

ముద్దు పెట్టుకోవాలని, సరోజ అభ్యం తరం చెప్పలేదు. ఇంక ఎదురేముంది వసంత్‌కి— వణికే పెదవులతో ఆ తియ్యని రసగుల్లా లాంటి బుగ్గను అందుకోవాలనుకుని పెద వులు ఒకమారు చప్పరించుకొని సరోజకు అతి సమీపంగా చేరువయ్యాడు.

సరోజ చెంప కెంపు వర్ణం దాల్చింది— ఆ ముద్దును మనసారా కోరుకుంటూ. ఆమె వదనం మందారంలా విచ్చుకుంది— ఆ తియ్యని అనుభూతి కోసం.

సినిమాల్లో స్లో మూవీ టైపులో వసంత పెదవులు, సరోజ చెంప రానురానూ దగ్గర పడుతున్నాయి. ఇంకొక్క క్షణమాగితే జరిగి వుండేది ఆ కార్యం. కానీ జరగలేదు ఎందుకని.

అప్పుడే కరెంటు రావటం, లిఫ్టు కదలటం, వీళ్ళిద్దరూ కంగారు పడటం, పన్నెండవ అంతస్థు చేరటం, బ్యాంకులోకి వెళ్ళటం అన్నీ ఒకదాని వెంట ఒకటి జరిగిపోయాయి.

ఈ కరెంటుకు వేళాపాళా లేవు— అని మనస్సులో తిట్టుకుంటూ, తమ పనిలో నిమగ్నమయ్యారు. ఒక మధురమైన కిస్సు మిస్సయిందే అనే తలంపుతో. ✻